## గ్రూపు-2 ఉద్యోగాల కొరకు ఉచిత ఫౌండేషన్ కోర్స్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న వివిధ ఉద్యోగాలు నియామక ప్రక్రియలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో డిగ్రీ మరియు పీజి విద్యార్హత గల ఎస్‌సి నిరుద్యోగ యువతి యువకులకు గ్రూప్ -2 నుండి గ్రూప్ 4 నియామాకాల కొరకు మూడు నెలల పాటు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల ప్రకటనలో తెలిపారు.కోచింగ్ స్థానిక డా.బిఆర్ అంబేద్కర్ భవన్ ముందు నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రశాంతమైన వాతావరణలో నిర్వహించబడుతుందని కోచింగ్ సమయంలో వారికి మధ్యాహ్నం భోజన సదుపాయంతో పాటు ఉచితముగా అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయబడుతుందని తెలిపారు.జిల్లాలోని అర్హులైన ఎస్‌సి యువతీ యువకులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోనేందుకు ఈ నెల 17 నుండి 31వరకు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తు నమోదు చేసుకోగలరని తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తూ చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే అర్హులని పూర్తి వివరాలకు 9573859268 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరని కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## హరితహారం నర్సరీలను పరిశీలించిన ఎంపిడివో



మేకగూడలో నర్సరీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ బాల్ రెడ్డి

**నందిగామ జనవరి17,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం నర్సరీలను మంగళవారం నందిగామ ఎంపిడిఓ బాల్ రెడినడ పరిశీలించారు.చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ రంగాపూర్, మేకగూడ గ్రామాలలో చెపడుతున్న హరితహారం నర్సరీ కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీల మొక్కల సంరక్షణకు సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రాణవాయువు ఇచ్చే మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందనే నిజాన్ని ఎవరూ మరవద్దని సూచించారు.నర్సరీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ,మొక్కల సంరక్షణకు కృషి చేస్తున్న ఆయా గ్రామాల సర్పంచ్‌లను,కార్యదర్శుల పనితీరును అభినందించారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి భరోసా

**పూడూరు, జనవరి 17, ప్రభాతవార్త :**

మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి భరోసానిచారు. సోమవారం వికారాబాద్ జిలా కోట్‌పల్లి ప్రాజెక్ట్ సందర్శన కోసంవెళ్లి ప్రాజెక్ట్‌లో ప్రమాదావషత్తు ఒకే కుటుంబానికి చెందిన నల్గురు యువకులు మృతిచెందన విషాద సంఘటన విదితమే.అయితే పూడూరు మండలం మన్నెగూడ గ్రామానికి చెందిన మృతులు కేశవ్,జగదీశ్, లోకేష్,వెంకటేష్‌ల కుటుంబాలను మంగళవారం ఎంపి రంజిత్‌రెడ్డి, పరిగి,కోడంగల్ ఎమ్మెల్యేలు మహేష్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డిలతో కలిసి మంత్రి పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.... ఒకే కుటుంబానికి చెందిన నల్గురు యువకులు ప్రమాదావశాత్తు ప్రాజెక్ట్‌లో పడి మృతిచెందడం బాధాకరమని ఆవేధన వ్యక్తంచేశారు.మృతుల కుటుంబీకులకు డబుల్‌బెడ్రూం ఇండ్లతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి అర్హతను బట్టి ప్రభుత్వ శాఖలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత**

మృతులు కేశవ్,జగదీశ్,లోకేష్,వెంకటేష్ కుటుంబాలకు మంగళవారం ఎంపి రంజిత్‌రెడ్డి రూ.లక్షా,ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి రూ.లక్షాతో పాటు ప్రభుత్వం తరపున రూ.40వేలు మొత్తం (రూ.2లక్షల 40వేల)ఆర్థిక సహాయాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో అందజేశారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి మృతుల కుటుంబాలకు రూ.లక్షా ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం కుటుంబ సభ్యుల్లో ఒకరికి సొసైటీ బ్యాంకులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అద్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి మృతుల కుటుంబాల ను పరామర్శించి రూ,లక్షా ఆర్థిక సహాయం,బిజెపి రాష్ట్ర నాయకుడు,మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రూ.40వేలు ఆర్థికసాయం అందజేశారు.ఇదిలా ఉండగా ఒకే కుటుం బానికి చెందిన నల్గురు యువకులు మృతిచెందడంతె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ సందర్భంగా పరామర్శించిన ఆయా పార్టీల నాయకుల వెంట ఎంపిపి పూడుగుర్తి మల్లేశం, జడ్పీ డిసి మేఘమాలగుప్తా,స్థానిక సర్పంచ్ వినోద్‌గౌడ్,మండల సర్పం చుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,పరిగి ఏఎంసి మాజీ చైర్మన్ అజారుద్దీన్,మాజీ జడ్పీడీసీ సత్యనారాయణరెడ్డి,మండల టిఆర్‌ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు సురేందర్,నాయకులు దయానంద్‌గౌడ్,జాహెద్,అజీం పటేల్,తాజుద్దీన్,పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొని మృతుల కుటుంబా లను ఓదార్చిన వారిలో ఉన్నారు.



మృతుల కుటుంబాలను ఓదారుస్తున్న మంత్రి సబితారెడ్డి,ఎంపి రంజిత్‌రెడ్డి,ఎంఎల్‌ఎలు మహేష్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి తదితరులు

## సరదాలు కావద్దు విషాదాలు

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా కొట్‌పల్లి ప్రాజెక్ట్‌లో పడి నలుగురు యువకులు మరణించడం బాధాకరమని మన్నెగూడకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు కావటం కన్నీరు తెప్పిస్తుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ...ఈతలకు వెళ్లేసమయంలో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా జాగ్రత్తలు పాటించాలని సెలవులు ఉండటం వలన చెరువులు,కుంటలు వాగులు, బావుల్లో స్నానాలు చేయడానికి పిల్లలు,యువకులు ఎక్కువశాతం ఆసక్తి చూపుతుంటారని బావులు, వగులు,చెరువుల కుంటాల లోతు తెలవక ఎందరో యువకులు పిల్లలు ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనలు జరుగుతుంటాయని ఈత సరదా కోసం వెళ్లి చెరువుల్లో బావులలో మునిగి పోతుంటారని పిల్లలు,యువకులు చెరువులోకి వెళ్లేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఈతరాని పిల్లలలు,యువకులు చెరువులు,కుంటలోకి వెళ్లేటప్పుడు లైఫ్ జాకెట్లు,రబ్బర్ ట్యూబు ధరించడంతో పాటు ఈతలో అనుభవమున్న వారిని తప్పనిసరిగా తోడు తీసుకొని వెళ్లాలని లోతు తక్కువ ఉన్న ప్రాంతాలలో మాత్రమే వీరు నీటిలోకి వెళ్లాలని యువకులు ,పిల్లలను నేరుగా ఎక్కువ లోతు కల్గిన ప్రాంతాలలో కాకుండా లోతు తక్కువ ఉన్న ప్రాంతాలలో ఈతలను నేర్పించాలన్నారు.చెరువులు కుంటలలో కాకుండా స్విమింగ్ నేర్పే ట్రైనర్ దగ్గర ఈతలను నేర్చుకోవాలని శిక్షకులు,నిపుణులు లేకుండా ఈతలు రానివారు ఈతలకు వెళ్లవద్దని పలు సూచనలు జాగ్రత్తలను ఎస్పీ కోటిరెడ్డి సూచించారు.

## మేడ్చల్ ప్రజలకు ఉచితంగా కృష్ణాజలాలు అందించాలని వినతి



జలమండలి ఎండికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 17, ప్రభాతవార్త:**

మేడ్చల్ జిల్లాలోని ప్రజలకు ఉచితంగా త్రాగునీటిని అందించాలని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్ జలమండలి ఎండీ దానకిషోర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిహెచ్‌ఎంసీ ప్రజలకు ఉచితంగా మంచినీరు అందిస్తున్నారని మేడ్చల్ నియోజకవర్గంలో ఓఆర్ఆర్ లోపల ఉన్న 3 కార్పొరేషన్లు, 7 మున్సిపాలిటీల ప్రజలకు నీటి సరఫరా చేసినందుకు వేలరుపాయల నీటి బిల్లులు వసూలు చేస్తున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉచితంగా నీరు ఇస్తున్నారని మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలకు కూడా ఉచితంగా జలమండలి ద్వారా కృష్ణాజలాలను అందించాలని ఆయన కోరారు. మంత్రి మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్ ప్రజలకు నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి జరుగడం లేదని త్రాగునీరు కూడా డబ్బులు చెల్లించుకొని దాహం తీర్చుకోవల్సి వస్తుందని విమర్శించారు. మంత్రి కళ్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయనకు చిత్తశుద్ధి ఉంటే మేడ్చల్ పరిధిలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఉచితంగా మంచినీరు అందించాలని ఎంపిపి పేర్కొన్నారు. మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డిలు ఆయన వెంట ఉన్నారు.

## పేదవర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీ : డిసిసి అధ్యక్షులు



పార్టీలో చేరిన బొంపల్లి గ్రామస్తులు

**దోమ.జనవరి 17 ప్రభాతవార్త :**

పేదవర్గాలను అన్ని విధాలుగా ఆదుకునేది కాంగ్రెస్‌పార్టీ అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ కోల్ల నర్సిములు తోపాటు 30 మంది టిఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరగా,కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.టిఆర్‌ఎస్‌పార్టీలో భూకబ్జాలు చేస్తు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసె కార్యక్రమాలు చేపట్టబోతుందని అన్నారు.అందుకు ప్రజలందరు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి పార్టీని గెలిపించుటకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి,బొంపల్లి గ్రామకమిటి అద్యక్షులు ముద్దం బాల్‌రాజు యాదవ్,మల్‌రెడ్డి,గుడిసెరాము, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పందిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

### -ఇద్దరికి తీవ్ర గాయాలు

**కొడంగల్ రూరల్, జనవరి 17 (ప్రభాతవార్త):**

ద్విచక్రవాహనం పందిని ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కొడంగల్ పట్టణ శివారులోని మంగళవారం చోటు చేసుకుంది. స్కూపు ఐస్ క్రీం ఏజెన్సీకి చెందిన రాజనరేంద్ర, పురుషోత్తంలు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లికి వెళ్లారు. ఈ క్రమంలో తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కు వెళ్తుండగా కొడంగల్ పట్టణ శివారులోని ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై పంది అడ్డు రావడంతో అదుపు తప్పి కిందపడిపోయారు. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయా లు కావడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నాలుగు సంవత్సరాలు గడిచిన తీరని రైతుల వెతలు

### -ఎన్నికల ముందు పశువులకోసం డిడిలు
### -ఇంకా రాని పశువులు

**తలకొండపల్లి జనవరి17,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుల మేలు కోసం ఉచిత పశువుల పంపిణీ పేరుతో రైతును ఆకర్షించేందుకు పశువులను పంపిణీ చేసింది.ప్రభుత్వడైరి అయిన విజయ డైరీ ద్వారా పాలు పోసే రైతుకు పశువులను కొనుగోలు చేయించి ఇస్తామంటు తెలపటంతో తలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో ప్రభుత్వం పంపిణీ చేసే పశువుల కోసం పెద్ద మొత్తన 21=8=2018లో డిడిలు కట్టి విజయడైరీ అధికారులకు అప్పగించారు.దాంతో 2018 ఎన్నికల ముందు మొదటి విడతంగా చాల మందికి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందజేశారు.కాని మరికొన్ని గ్రామాలలో పశువులు రాక ఇప్పటికి రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు.తలకొండపల్లి మండలంలో మొదటి విడతగా పశువులు రావటంతో మరికొంతమంది రెండవ విడతగా రైతువాటాగా ఎస్సీ,ఎస్టి కూలాలలకు చెందిన రైతులు రూ.10వేలు మిగత రైతులు 20వేల రూపాయల చొప్పున డిడిలు కట్టి డైరీ అధికారులకు అందజేశారు.మండలంలో మెదక్‌పల్లిలో 9మంది రైతులు,వెల్జాల్‌లో 10మంది రైతులు,చంద్రదన గ్రామంలో 13 రైతులు పశువుల కోసం డిడి చెల్లించారు.కాని ఇప్పటివరకు పశువులు రాక డిడిల కోసం చేసిన అప్పులు రెట్టింపు అయ్యిందని బాధను వెల్లిబుచ్చుతున్నారు.పశువుల కోసం అనేక సార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని కనీసం మా డిడిల డబ్బుల అయిన మాకు ఇప్పించాలని పలువురు రైతులు తెలియజేస్తున్నారు.మొదటి విడతగా పంపిణీ చేసిన పశువులు పక్కా రాష్ట్రలనుంచి కొనుగోలు చేశారని,మరి కొంతమంది రైతుల బైటి రాష్ట్రాల పశువులలో రోగాల భారిన పడే అవకాశం ఉందని తెలిపడంతో తెలంగాణ ప్రాంతంలోనే పశువులను ఇప్పిస్తామంటు అధికారులు తెలుపటంతో మేము అధికారుల సూచనలు విన్నందుకు ఇప్పటివరకు పశువులు రాలేదని వారు తెలిపారు.

మండల వెటర్నరీ అధికారులను పలుమార్లు కలిసిన స్పందన లేదని,కడ్తాలలోని డైరీ మేనేజర్‌ను కలిసి విన్నవించిన జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయని త్వరలో సమస్యకు పరిష్కారం లభిస్తుందంటు చెప్పిఇప్పటికి 4 సంవత్సరాలు దాటినట్లు పలువురు రైతులు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మా డిడిల డబ్బులు అయిన,పశువులు అయిన ఇప్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.




2018లో ఆవుల కోసం రంగారెడ్డి కలెక్టర్ పేరుతో తీసిన డిడి

# గ్రామీణ రహదారులకు మహర్ధశ

### - ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
### - మండలంలో రూ.10.04 కోట్లతో వివిధ గ్రామాల రోడ్లకు భూమిపూజ

**షాద్‌నగర్, జనవరి 17, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రహదారులకు మహర్ధశ వచ్చిందని, గ్రామీణ రహదారుల అభివృద్ధితోనే గ్రామాల అభివృద్ధి మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించి రూ10.04 కోట్ల నిధులతో రహదారుల మరమ్మత్తుల పనులకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. రూ.4.15 కోట్ల నిధులతో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వయా చిల్కమర్రి మీదుగా బూర్గుల వరకు, రూ. మూడు కోట్ల నిధులతో బాలాజీ ఫ్యాక్టరీ నుంచి వయా కొండన్నగూడ మీదుగా జేపీ దర్గా వరకు, రూ.1.15కోట్ల నిధులతో మధురాపూర్ నుంచి బూర్గుల వరకు, రూ.59 లక్షలతో బూర్గుల నుంచి పోతురాజుగడ్డ తాండ వరకు, రూ.55లక్షలతో మధురాపూర్ నుంచి కమ్మదనం వరకు, రూ.60లక్షల నుంచి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి శేరిగూడ వరకు మంజూరైన రహదారుల మరమ్మతులకు ఎమ్మెల్యే భూమీ పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలించిందని, నేడు దేశ వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు అందించడానికి సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి చేసిన కృషి వెలకట్టలేనిదని, అందుకే దేశ ప్రజలు ఆయన సేవలను కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, మీషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, మీషన్ కాకతీయ ద్వార ప్రతి గ్రామంలో చెరువుల మరమ్మత్తులు వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పనులు జరిగాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులకు సహితం తెలంగాణ రాష్ట్రంలో మహర్ధశ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని, అందుకు తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్ ఖాన్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రహదారుల మరమ్మతు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

## స్వచ్ఛ ఘట్‌కేసర్‌కు అందరూ సహకరించాలి

### -ప్లాస్టిక్ వద్దు..జూట్ సంచులు వాడు

**ఘట్‌కేసర్, జనవరి 17, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకూడదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని రహదారిపై పారిశుద్య పనులను ఆమె పర్యవేక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రహదారిపై గాలిపటాలు, రంగుల దుకాణాల్లో విక్రయాలు జరుగగా మూడు రోజుల పాటు చెత్త పేరుకుపోయింది. దీంతో ఆమె సోమవారం అర్ధరాత్రి దగ్గరుండి అంబేద్కర్ చౌరస్తాలో రహదారిపై కార్మికులతో చెత్తను శుభ్రం చేయించి ట్రాక్టర్‌లో డంపింగ్‌యార్డుకు తరలించారు. దుకాణదారులు తమ షాపు వద్ద చెత్త బుట్టను వినియోగించాలని చెత్త రోడ్డుపై వేయకూడదని ఆమె స్పష్టం చేశారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జూట్ సంచులను వినియోగించాలని, పరిశుభ్రమైన పట్టణంగా మార్చేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు సూచించారు. పారిశుద్య పర్యవేక్షకులు బర్ల కృష్ణయ్య, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహీముద్దీన్, నాయకులు పిట్ల విజయ్ తదితరులు ఉన్నారు.



ఘట్‌కేసర్‌లో రహదారి శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

## నేటి నుండి ప్రారంభమవనున్న కంటి వెలుగు

### -కంటి వెలుగుకు ఎమ్మెల్యే, కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఆహ్వానం



మున్సిపల్ చైర్‌పర్సన్ ఆహ్వానిస్తున్న వైద్యాధికారులు

**కొత్తూర్, జనవరి 17, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలం పురపాలక కేంద్రంలో ఈనెల 18నుంచి ప్రభుత్వం నిర్వ హించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే అంజ య్యయాదవ్, కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్‌లను అహ్వానించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో కిషన్,సరిత,సీహెచ్‌వో చిట్టిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## అమ్మా ఊరు వాడ చల్లంగా చూసి పిల్లపాపలను కాపాడు తల్లి

### -జనగాం, నర్సాపూర్‌లో అంగరంగ వైభవంగా ఊరడమ్మ జాతర



నర్సాపూర్‌లో బోనాలతో ఊరెగింపుగా వెళుతున్న మహిళలు

**పెద్దేముల్, జనవరి 17, ప్రభాతవార్త:**

అమ్మా ఊరు వాడ చల్లంగా చూసి పిల్ల పాపలను కాపాడు తల్లి అంటు అమ్మవారి ని వేడుకున్నారు. పెద్దేముల్ మండలంలోని జనగాం, నర్సాపూర్ గ్రామాలలో మంగళవారం ఊరడమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు.జాతర సందర్భంగా ఆయా గ్రామాలలోని దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాల తో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్ల పాపలు సల్లంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. డప్పు, డోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఏరుపుల సాణి వినిపించిన భవిష్యవాణి, పోతురాజు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి, ఊరడమ్మ జాతర సందర్భంగా బందువుల రాకతో ఇళ్ళన్ని కళకళలాడుతు జనగాం, నర్సా పూర్ గ్రామాలలో పండుగ వాతవరణం నెలకొంది.



జనగాంలో భవిష్యవాణి వినిపిస్తున్న ఏరుపుల సాణి

## క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు వేలం

### -రూ. 1. 50 లక్షకు ఉప సర్పంచ్ నారాయణ గౌడ్ కైవసం
### -స్వామి వారి హుండీ లెక్కింపు

**మేడ్చల్, జనవరి 17. ప్రభాతవార్త :**

మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఘన్‌పూర్ శివారులో గల క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వార్షిక ఉత్సవాలు సోమవారం ముగియగా మంగళవారం స్వామివారి లడ్డు వేళం వేశారు. ఈ లడ్డును గ్రామ ఉప సర్పంచ్ నారాయణగౌడ్ రూ. 1,50,100లకు పాట పాడి కైవసం చేసుకున్నాడు. అదే విదంగా స్వామి వారి హుండిని లెక్కించారు. ఈ హుండిలో రూ. 1,22, 740 లు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఆలయ ఈవో వెంకన్న తెలిపారు.



స్వామి వారి లడ్డును కైవసం చేసుకున్న ఉప సర్పంచ్ నారాయణగౌడ్

## రోడ్లపై చైనా మాంజాతో పాదచారుల ఇక్కట్లు!

ఖైరతాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: ఎక్కడ చూసినా రోడ్లపై పాదచారులు నడవలేనివిధంగా చైనా మాంజాలు పలు ఇబ్బందులు కలిగిస్తున్నాయని కొందరు పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా ఉపయోగించిన మాంజాలు ఎక్కడపడితే అక్కడ పడి వేయడంతో కాళ్లచెప్పులకు తట్టుకుంటూ నడవడానికి వీలులేకుండా చేస్తున్నాయని ఇంకొందరు మహిళలు వాపోతున్నారు. అధికశాతం చైనా మాంజాలే కనబడుతున్నాయని, ఇవి కాళ్లకు తట్టుకోవడంతో తీయలేని పరిస్థితి నెలకొంటుందంటున్నారు.

## మౌలిక వసతులు కల్పనే లక్ష్యం

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



కాలనీ వాసులతో ఎమ్మెల్యే

అల్వాల్, జనవరి 17 ప్రభాతవార్త: ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం తన ధ్యేయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వసతులను కల్పించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకుని వెళుతున్నామని మైనంపల్లి వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించగలిగామని తెలిపారు. ప్రజలు సహకారంతో మరింత అభివృద్ధిని సాధిస్తామని స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజు డిఇఇ కార్తీక్ ఎఇ అరుణ్ బిఆర్‌ఎస్ నేతలు అనీల్ కిషోర్ సూర్యకిరణ్ నర్సింహా ఇతరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి : కొంతం దీపిక



మోండాలోని శివాజీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 17 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి, జలమండలి వంటి వివిధ విభాగాల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. మంగళవారం ఆమె శివాజీ నగర్ దొక్కలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఏఈ రవిందర్, జలమండలి ఏఈ సంధ్య, సిబ్బంది అనీల్, శాంతి కుమార్, నాగరాజు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్‌లో ఘనంగా ఒడియ వేడుకలు : రష్మి రంజన్

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్త: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒడియ పీపుల్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డు జయలక్ష్మి గార్డెన్‌లో బంధు మిలన్‌వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఒడియ కమ్యూనిటీకి చెందిన పలువురు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఒడియ పీపుల్స్‌వెల్ఫేర్ అధ్యక్షుడు రష్మిరంజన్ మహాపాత్ర నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 17 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా సూరారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాలలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. ఆర్‌జికె 11/కెవి ఫీడర్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప సముదాయం అంతటా ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 2గంల వరకు, సూరారం 11/కెవి ఫీడర్ పరిధిలోని సూరారం గ్రామం అంతటా మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## చిలుకలగూడ చింతబావి బస్తీలో సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ రాసూరి సునిత



స్థానికులతో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాసూరి సునిత

మెట్టుగూడ, జనవరి 17 ప్రభాతవార్త: చిలుకలగూడ చింతబావి బస్తీలో సమస్యల తెలుసుకునేందుకు మంగళవారం నాయకులతో కలిసి కార్పొరేటర్ రాసూరి సునిత పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ పైపులైన్ సమస్య, రోడ్ల సమస్య, వీధి దీపాలు వెలగడంలేదని ఆమెకు ఫిర్యాదు చేశారు. దీంతో కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని స్థానికులను ఆమె సూచించారు.

### అభివృద్ధికి అర్థం తెలియని బిఆర్‌ఎస్ నాయకులు కూడా తమ స్థాయిని మరచి మాట్లాడడం సిగ్గుచేటు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: అభివృద్ధికి అర్థం తెలియని బిఆర్‌ఎస్ నాయకులు కూడా తమ స్థాయిని మరచి మాట్లాడడం సిగ్గుచేటని గాంధీనగర్ డివిజన్ బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు. నిజంగా డివిజన్ అభివృద్ధికి కృషి చేసి ఉంటే గడచిన 10 సంవత్సరాలలో కార్పొరేటర్‌గా ఉన్న ముఠాపద్మా నరేశ్, మూడున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ డివిజన్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, ఏమి వెలగబెట్టారో ప్రజల ముందు ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మంగళవారం గాంధీనగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.

## రోహిత్ వేముల త్యాగం వృధా కాదు

**వడ్లమూరి కృష్ణస్వరూప్**



ప్రదర్శన చేస్తున్న డిబిపి కార్యకర్తలు

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: డా. బి. ఆర్. అంబేద్కర్ పోరాట వారసుడు, దళిత బహుజన ఉద్యమ ధ్రువతార హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి రిసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణ స్వరూప్ కొనియాడారు. మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద రోహిత్ వేముల 8వ వర్ధంతి సమావేశంలో ఆయన ప్రసంగించారు. తొలుత రోహిత్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనేక మంది కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వడ్లమూరి మాట్లాడుతూ విశ్వవి ద్యాలయాల్లో అంబేద్కర్ ఆలోచనా విధానం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోరకు ప్రజాతంత్ర, లౌకిక, సోషలిస్టు ప్రజాస్వామిక వాతావరణ కాపాడుకోవడం కోసం ప్రదానంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో పేరుకుపోయిన కుల దురహంకారం, వివక్షత, అణిచివేత, హిందూ కాషాయ మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున గళం విప్పి పోరాటం చేయడమే కాకుండా శాస్త్రీయ విద్య కోసం దళిత బహుజన విద్యార్థుల రాజ్యాంగ హక్కుల అమలు కోసం రోహిత్ వేముల పోరాటం చేసినందుకే సిఎం కెసిఆర్, పిఎం నరేంద్రమోదీ ప్రభుత్వాలు తీవ్రంగా అణిచివేశా యని ఆరోపించారు. ఈ ప్రదర్శనలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యనిర్వాహక చిప్పరి సుబ్బారావు, డిబిఎస్‌ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ భాస్కర్‌రావు, పార్టీ నాయకులు అర్షలరాజు, గుంటి పండు, సి. హెచ్. కరుణాకర్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో టీటిడి కల్యాణ మండపం ఏర్పాటు చేయాలి : జంపప్రతాప్



బోయిన్‌పల్లిలో టీటిడి కల్యాణ మండపం నిర్మించాలని ఏపి సిఎం జగన్‌మోహన్ రెడ్డికి లేఖ పంపిన జంపనప్రతాప్

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎస్సీ నియోజకవర్గంలో టీటిడి ఆధ్వర్యంలో కల్యాణ మండపం నిర్వహించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ఏపి ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి, టీటిడి ఈఓ ధర్మారెడ్డి, చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డిలకు లేఖను పంపినట్లు తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లి ఓల్డ్ ఏయిర్‌పోర్ట్‌లోని బంగ్లానెం 170లో 7.5 ఎకరాల స్థలంలో టీటిడి వేదాంతవర్ధిని కళాశాల కొనసాగుతుందన్నారు. అందులో ఖాళీగా ఉన్న 3 ఎకరాల స్థలంలో టీటిడి కళ్యాణ మండపం నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## వెనుక బడిన వర్గాల యువతీ, యువకులకు చేయూత

బేగంపేట జనవరి 17, ప్రభాతవార్త : వెనుక బడిన వర్గాలకు చెందిన యువతీ, యువకులకు స్వయం శక్తిగా ఎదిగేందుకు, వారికి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు భారతీయయువశక్తి ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి అన్నారు. మంగళవారం భారతీయ యువశక్తి ట్రస్ట్ త్రైమాసిక సదస్సు సికింద్రాబాద్ పార్క్‌లేన్ హోటల్‌లో జరిగింది. భారతీయ యువశక్తి ట్రస్ట్ (బివైఎస్‌టి) ఒక లాభాపేక్ష లేని సంస్థ, ప్రధానంగా భారతదేశంలో వెనుక బడిన యువతీ, యువకులకు వ్యాపార ఆలోచనలను మార్గ నిర్దేశం చేయడంతో పాటు తమ మద్దతుతో ఆచరణీయ సంస్థలుగా అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందన్నారు. 1992లో స్థాపించబడి 30సంవత్సరాలుగా దేశంలోని యువతకు తమ వ్యాపార ఆలోచనలను లాభదాయక సంస్థలుగా మార్చడానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. యువత శక్తిని ఆర్థికాభివృద్ధి వైపు మళ్లించే లక్ష్యంతో బివైఎస్‌టి పనిచేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 18 ప్రాంతాల్లో ఈ సదస్సు జరిగింది. ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గడచిన 30సంవత్సరాలలో వేలాది మందియువతను నిరుద్యోగ స్థాయి నుంచి విజయవంతమైన వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన నిరుపేద యువతీ, యువకులకు సలహాలు, సూచనల ద్వారా మార్గనిర్దేశకం చేసి విజయ వంతమైన సంస్థలను ప్రారంభించడానికి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ బ్రాంచ్ సికింద్రాబాద్ ఏజిఎమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ యువట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మద్దతుగా నిలుస్తూ వారికి శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి మంచి వ్యాపార వేత్తలను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, చిన్న, మధ్య తరహా వ్యాపార రంగంలో అభివృద్ది చెందిన వారు పలువురు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ చేస్తే కేంద్రమంత్రులను అడ్డుకుంటాం

**పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టాలని ఫిబ్రవరి 8,9 తేదీల్లో ఛలోఢిల్లీ.. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, రాజ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త: ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తే కేంద్రమంత్రులను అడ్డుకుంటామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఫిబ్రవరి 8.9 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరుపుతామన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యువజన సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని అలాగే బిసిల ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే జనగణనలో బిసిల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల అడగకపోయినా అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం బిసిల డిమాండ్లకు స్పందించకపోతే శ్రీలంక తరహాలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బిసి ఉద్యోగుల సంఘం సెక్రటరీ బి.శ్రీనివాస్. మొట్టు చంద్రశేఖర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం



అధికారులతో చర్చిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి 17 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి మంగళవారం ఉన్నతాధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం, ఎస్‌ఎన్‌డీపి పనులు, రోడ్డు అభి వృద్ధి పనులు, డ్రైనేజీ పనులు, వైకుంఠ ధామం, డంపింగ్‌యార్డు, పట్టణ అభివృద్ధి పనులపై సుధీర్ఘంగా చర్చించారు. అభివృ ద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఇంఛార్జి కమిషనర్ రామకృష్ణారావు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు ఎన్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



ఆర్థిక సహాయన్ని అందజేస్తున్న కాశీనాథ్‌యాదవ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 17, ప్రభాతవార్త : 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన ఎం. రమేష్ (32) అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న 124 డివిజన్ వార్డు సభ్యుడు కాశినాథ్‌యాదవ్ మంగళవారం ముందుకు వచ్చి అంత్యక్రియల కోసం 5వేల రూపాయలను తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాశినాథ్‌యాదవ్ మాట్లాడుతూ ఒక యాదవుడి అంత్యక్రియల కోసం నావంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. కష్టాల్లో ఉన్న యాదవుడు ఎవరైనా సరే నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## మల్లికార్జున్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్**



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బిజెపి, విహెచ్‌పి, భజరంగ్ దళ్ కార్యకర్తలపై చేసిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్పీసీ) నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయునిపై పెట్టిన రివర్స్ కేసును ఎత్తివేయాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు బోధించనివ్వాలని మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మల్లికార్జున్‌పై మతోన్మాదుల దాడిని ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సి రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, సిపిఎం నేతలు డీజీ నరసింహారావు, ఎస్. వెంకటేశ్వరరావు, ఎన్. డి. చలపతిరావు, వీక్షణం వేణుగోపాల్, ప్రొఫెసర్ కాశీలం, వినయబాబు, టిజేఏసీ చైర్మన్ కోల జనార్దన్ పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలి



జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేస్తున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి17 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి మంగళవారం జోనల్ కమిషనర్ మమతకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో పార్కుల ఏర్పాటుకు కేటాయించిన స్థలాలు కబ్జాకు గురువుతున్నాయని, వాటిని తొలగించి పార్కుల చుట్టూ కాంపౌండ్ గోడలు నిర్మించి పార్కులను కాపాడాలని జోనల్ కమిషనర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ పార్కు స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ అధ్యక్షుడు జహంగీర్, శ్రీను, బస్తీ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో వసతులు ఏర్పాటు చేయాలి



స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి వినతిపత్రం అందజేత

తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త: లలితాబాగ్‌లో ఉన్న హిందు స్మశాన వాటిక కమిటీ సభ్యులు నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్‌రెడ్డిని కలిసి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. స్మశాన వాటికలో రోడ్డు, వాష్‌రూం, దహణ సంస్కారాల మండపం, స్టోర్ రూం వసతులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతినిధులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటికి కమిటీ చైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షులు నర్సింగ్‌రావు, చీఫ్ అడ్వైజర్ సత్యనారాయణ, శివకుమార్, అశోక్ తధితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి..** లాలాపేట్ ప్రొ. జయశంకర్ స్టేడియం, నాగార్జునగర్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు మందులతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్స చేయించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## ముకరంజా అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించరాదు

**సిపిఐ నేత ఇ.టి.నర్సింహా డిమాండ్**

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: మూడు రోజుల క్రితం టర్కిలో మృతి చెందిన 8వ నిజాం ముకరం ఝా అంత్యక్రియలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం తెలంగాణ ప్రజలను, సాయుధపోరాటాన్ని అవమానించడమేనని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ. టి. నర్సింహా చెప్పారు. కనీస పౌరహక్కులు లేకుండా ఆనాడు నిజాం పాలకులు హైదరాబాద్ రాష్ట్రంలో పరిపాలన చేశారని, ప్రజల నిరంకుశానికి వెట్టి చాకిరి, దోపిడీ, పిడనలకు వ్యతిరేకంగా రాచరికాన్ని రద్దు చేయాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోరాటాలపై తీవ్రమైన అణిచివేత కొనసాగించారని, నిజాం పాలకుడు ఆ పోరాటంలో వేలాది మంది ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై అణిచివేత కొనసాగించి వేలాది రూపాయలు ప్రజల ధనాన్ని దోచుకున్న పాలకుల వారసలకు లాంచనంగా అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించడం ప్రభుత్వం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ద్విచక్ర వాహనం పైనుంచి పడి మృతి

బేగంపేట జనవరి 17, ప్రభాతవార్త : తన ద్విచక్ర వాహనంపైన ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రమాద వశాత్తు బారికేడ్లను ఢీకొట్టి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. అతనిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ పాండే ఓల్డ్ బోయిన్ పల్లిలోని మల్లిఖార్జున కాలనీలో నివాస ం ఉంటున్నాడు. 5 రోజుల క్రితం అతని భార్య కు మగబిడ్డ జన్మించాడు. 15వ తేదీన అతని స్నేహితుడు రాజ బాబును చూసేందుకు వచ్చాడు. అదే రోజు రాత్రి గం 10.30నిలకు రాజ తిరిగి వెళ్లేందుకు బయలు దేరగా రాజ్‌కుమార్ పాండే సోదరుడు మనోజ్ కుమార్ పాండే(29) అతన్ని తన ద్విచక్ర వాహనం పై దించి వచ్చేందుకు వెళ్లాడు. వీరు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి బాలంరాయి సమీపంలోని స్కోడా షోరూం వద్ద బారికేడ్లను ఢీకొంది. ఈ ప్రమాదంలో కిందపడిపోయిన మనోజ్ కుమార్ పాండే(29) కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతని పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆర్. జయచంద్ర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఎదగాలి

**విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేటర్ సంగీతాయాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఎదగాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం తగిన శిక్షణ ఇస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మహిళలకు విద్యా, ఆర్థికంగా అనేక సంక్షేమ పథకాలు కల్పిస్తూ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈమేరకు మంగళవారం మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్‌లో ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీకి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికల చదువు కోసం 1907 మంది విద్యార్థినీలకు ఒక్కో విద్యార్థికి 8నుంచి 10వేలు చొప్పున ఒకకోటి ఆరవై లక్షలు స్కాలర్‌షిప్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. గతంలో బాలిక చదువు పట్ల తల్లిదండ్రులు విముఖత చూపేవారని.. కానీ నేటి సమాజంలో బాలురుతో సమానంగా బాలికలు రాణిస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్‌పొందిన ప్రతి విద్యార్థి దానికి వినియోగించుకుని ఉన్నత చదువులు పూర్తి చేసి తోటివారికి సహాయం చేసేవిధంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి



రహమతాబాద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న హబీబ్ ఫాతిమానగర్ ఫేస్ 2కు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు

యూసుఫ్ గూడ, జనవరి 17, ప్రభాతవార్త : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలందరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న స్థానిక శాసన సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు మాగంటిగోపినాథ్‌కు మంత్రి పదవిలో అవకాశం కల్పించాలంటూ రహమత్‌నగర్ డివిజన్ హబీబ్ ఫాతిమా నగర్ ఫేస్ 2 బిఆర్‌ఎస్ అధ్యక్షులు అబ్దుల్ గని ఆధ్వర్యంలో రహమతాబాద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. తొందరలో జరిగే మంత్రి వర్గం విస్తరణలో స్థానం కల్పించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రఫీభాయ్, రవూఫ్, ఇస్మాయేల్, కరీమ్, అంజద్, జబ్బర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఒయూ పిఎస్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రాజేంద్రన్ కథనం ప్రకారం. మాణికేశ్వరీనగర్ బస్తీ కమాన్ సమీపంలో ఉన్న చెత్తకుప్ప వద్ద సుమారు (34) వయసు గల వ్యక్తి కింద పడి ఉన్నాడని స్థానికులు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి చూడగా అతను అప్పటికే మృతి చెంది కనిపించాడు. దీంతో పోలీసులు అతని మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆచూకి తెలిసిన వారు ఒ. యూ పిఎస్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పంజాగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం పెట్టాల్సిందే

**పలు రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల తీర్మాణం**

హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త: పంజాగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టాల్సిందేనని పలు రాజకీయ, ప్రజా, దళిత సంఘాలు తీర్మాణం చేశాయి. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఎస్. రాజు వస్తాద్ అధ్యక్షతన అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. దీనికి ప్రజాగాయకుడు గద్దర్, కాంగ్రె స్ నేతలు విహెచ్. మల్లురవి, సంపత్, రాములు నాయక్ లతో పలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసం దర్భంగా గద్దర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఆరు నెలల కుపైగా అంబేడ్కర్ విగ్రహం విగ్రహం నెలకొల్పాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమ న్నారు. ఇప్పటికైనా జైబీమ్ కార్యకర్తల పోరాటానికి గౌరవమిచ్చి వెంటనే అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. వి. హనుమం తరావు మాట్లాడుతూ కోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు సన్నదం కావాలని అందుకు సిఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.



అధికారులకు కంటి వెలుగుపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ సుజాత

## రేపటి నుంచి గ్రామాల్లో 'కంటి వెలుగు' : ఎంపిడివో

**ఝరాసంగం, జనవరి 17, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తారీఖు నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న కంటి వెలుగు శిబిరాలను కంటి సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి అధికారులు తమ వంతు కృషి చేయాలని మండల పరివషత్ అభివృద్ధి అధికారి సుజాత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏఎన్ఎం, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, విఓఏలకు కంటి వెలుగు కారర్క్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాత మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయితీలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాల వివరాలను గ్రామాల్లో టాంటాం ద్వార ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కన్నుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి అధికారులు తమ వంతు కృషి సల్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ లక్షణ్, రపంచాయితీ కార్యదర్శులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర నూతన సచివాలయాన్ని ప్రారంభించాలి

### కాంగ్రెస్ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ సొంత నిధులతో ఇంటి నిర్మాణం చేపట్టినట్లు ప్రజల సొమ్ముతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయ భవనాన్ని తన పుట్టిన రోజు ప్రారంభించడం సరికాదని డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పుట్టిన రోజు ఏఫ్రిల్ 14న ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరి, డాక్టర లక్కరసు సూర్యచంద్ర వర్మ, ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. జిల్లా కేంద్రంలో వారు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పేరుకు మాత్రమే సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని అయన అశయాలకు అనుగుణంగా అంబేద్కర్ జయంతి రోజే సచివాలయాన్ని ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తి పేరు పెట్టి కెసిఅర్ తన పుట్టిన రోజున ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం పార్టీ మనుగడ కోసం పాటుపడుతుందన్నారు. సభలు, సమావేశాలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై లేదన్నారు. కేంద్రంలోని బిజెపి పాలన, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందుతున్నారని తెలిపారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరగడంతో పాటు దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:** అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18 వ తేదీ బుదవారం నుండి మండలాల్లోని అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కంటి వెలుగు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజలందరు తమ నేత్రాలను పరీక్షించుకొని ఏమైనా కంటి సమస్యలుంటే కంటి చికిత్సలు చేయించుకోవాలని అన్నారు. కాగా అవపరమున్న వారికి కంటి అద్దాల పంపిణీ కూడ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లో ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి లు సూచించారు.

## రంగంపేట అభివృద్ధి కృషి : ఎమ్మెల్యే



క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, జనవరి 17 ప్రభాతవార్త:** రంగంపేట అభివృద్ధికి కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగంపేటలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే మిషన్ భగీరథ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం 5 లక్షల రూపాయలతో ఖబ్రస్థాన్ చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముస్లింల కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్‌ల మంజూరు కోసం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కోరగా, మంజూరుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, స్థానిక సర్పంచి బండి సుజాత రమేష్, రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, పంచాయితీ రాజ్ డీఈ అమరేశ్వర్, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రిరెడ్డి, ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, కొమ్ముల రవీందర్, దుర్గేష్‌గౌడ్, చిట్కుల సురేష్, గౌస్ పాషా, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 21, 22వ తేదీలలో ఎన్ఎంఏఏ 9వ తెలంగాణ ఛాంపియన్‌షిప్ పోటీలు

**మెదక్, జనవరి 17 ప్రభాతవార్త:** నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలు ఈ నెల 21, 22వ తేదీలలో మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, ఇఫ్కో డైరెక్టర్ ఎం. దేవేందర్‌రెడ్డి తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక సాంస్కృతిక, పరావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 679 మంది పాల్గొంటారని తెలిపారు. ఇందులో 531 మంది పరుషులు, 148 మంది మహిళలు పాల్గొంటారన్నారు. 20 ఈవెంట్లలో 14 గ్రూపులుగా 35 ఏళ్ల పైబడిన వారు పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా జాయింట్ సెక్రటరీ, ఎన్ఎంఏఏ జనరల్ సెక్రటరీ ఆర్. ప్రభు కుమార్‌గౌడ్ ఎన్ఎంఏఏ ట్రెజరర్ డి. లక్ష్మీ, అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్, రాజేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్ జయరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగులో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

-సిఎం కెసిఆర్ దత్తత గ్రామం మూడుచింతలపల్లిలో కంటి వెలుగు కార్యక్రమంపై జరిగిన ట్రయల్ రన్

-పరిశీలించిన..డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

-జిల్లాలో 19న కంటి వెలుగు శిబిరాలు లాంఛనంగ ప్రారంభంకు ఏర్పాట్లు



మూడుచింతలపల్లి గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం అమలుకు ట్రయల్‌రన్ నిర్వహించగ పరిశీలించిన జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్న గ్రామ సర్పంచు జామ్ రవి, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, వైద్యాధికారి డాక్టర్ దమయంతి, సిబ్బంది తదితరులు



.కంటి వెలుగు కార్యక్రమం అమలుకు ట్రయల్ రన్ జరిగిన దృశ్యం

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 27లక్షల51వేల810మందికి కంటి వెలుగులో (కంటి) పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సిఎం కెసిఆర్ దత్తత గ్రామం మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం అమలు కోసం ట్రయల్ రన్ కార్యక్రమం జరిగింది. దీనిని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ విచ్చేసి సందర్శించి పరిశీలించారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్నందున ముందస్తుగా ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని డిఎంఅండ్‌హెచ్ఓ పేర్కొన్నారు. కంటి వెలుగు విజయవంతం కోసం రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖల మంత్రి టి.హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ హరీశ్‌ల సూచనల మేరకు మేడ్చల్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించటానికి తగు ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 19వ తేదీన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించుకోవటం జరుగుతుందని ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కంటి వెలుగు అధికారులు, సిబ్బంది బృందాలు (టీమ్స్) ప్రతి రోజు శిబిరానికి ఉదయం 8.45గంటల వరకు చేరుకుని 9గంటలకు కంట వెలుగు పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 480లోకేషన్లు, 79 బృందాలు(టీమ్స్) పనిచేస్తాయని అన్నారు. జిల్లాలో 27లక్షల51వేల810మందికి కంటి పరీక్షలు నిర్వహించటానికి గుర్తించి ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నా రు. జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో కంటి వెలుగు నిర్వాహణ తేదీలను ఖరారు చేసి ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందించటం జరిగిందన్నారు. 18న సిఎం కెసిఆర్ ఖమ్మం జిల్లాలో కంటి వెలుగును ప్రారంభిస్తున్నందున, జిల్లాలో 19వ తేదీన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించటం జరుగుతుందన్నారు. మూడుచింతలపల్లిలో ట్రయల్‌రన్‌లో లాజిస్టిక్స్, క్యాంపు, మెటీరియల్స్, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది, యంత్రాల (మిషన్స్) పనితీరును ఆయన విచ్చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లిలో నిర్వహించిన ట్రయల్‌రన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచు జామ్ రవి, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, ఎంసిపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ దమయంతి, ఆప్టోమెట్రిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 17, ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన రామాయంపేట మున్సిపాలిటీలో ఇంటిపన్నులు పెంచడాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఫ్లకార్డులు చేతపట్టుకొని పెంచిన ఇంటిపన్నులను తగ్గించాలిన నినదించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇదే విషయంపై మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా, పన్నులు తగ్గించడంపై ఎలాంటి స్పందన లేదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావులు గ్రామపంచాయతిగా ఉన్న రామాయంపేటను మున్సిపల్‌గాచేస్తే అభివృద్ది జరుగుతుందని చెప్పడం జరిగిందని, గడిచిన నాలుగు ఏండ్లలో రామాయంపేటలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. రోడ్ల విస్తరణ, ప్రజలకు సరైన సదుపాయాలు లేకపోవడంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో రామాయంపేట అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఎలాంటి అభివృద్ధి లేని రామాయంపేటలో 30వేల వరకు ఉన్న జనాబాకు 100రెట్ల ఇంటి పన్ను పెంచి పేద, సామాన్య ప్రజలపైన అధిక భారం మోపుతున్నారని అన్నారు. పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించకపోతే బిజెపి ఆద్వర్యంలో ప్రజలతో కలసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కాగా ధర్నాలో కూర్చున బిజెపి నాయకులు పట్టుకున్న ఫ్లకార్డులలో "అబద్దాల మంత్రి హరీష్‌రావు డౌన్‌డౌన్" అన్న నినాదాలు ఉండడం గమనార్హం. కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేందర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, లావణ్య,పాల్గొన్నారు.

## కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి

### మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్

**నర్సాపూర్, జనవరి 17 ప్రభాతవార్త:** కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారు, సిబ్బంది పకడ్బందిగా నిర్వహించాలని నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ సూచించారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సిబ్బందికి, మెప్మా, ఆరోగ్య సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ల సహకారంతో స్వయం సహాయక సభ్యులు వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి కంటి వెలుగు నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేగాక కంటి వెలుగు శిబిరాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు, ఏర్పాట్లు కల్పించే విదంగా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణ కూడళ్ళలో, రేషన్ దుకాణాలవద్ద ,ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డులలో కంటి వెలుగు కార్యక్రమ వివరాలను ఉంచ బడుతుందని తెలిపారు. ఈ మేరకు మున్సిఫల్ శాఖ, మెప్మా,వైద్య ఆరోగ్య శాఖ మూడు శాఖల సమన్వయంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తగు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, వైద్య ఆరోగ్య,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -పంచాయతీ కార్యదర్శులకు డిఎల్‌పిఓ సూచన

**న్యాల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**

ఈ నెల 19వ తారీఖు నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రారంభం కానున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అయ్యేలా పంచాయితీ కార్యదర్శులు తమ వంతు కృషి సల్పాలని డిఎల్‌పిఓ రాఘవరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్‌పిఓ హాజరై పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ నెల 19వ తారీఖు నుంచి జూన్ 8వ తేదీ వరకు మండలంలోని ప్రతి పంచాయితీలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు, గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమంపై గ్రామాల్లో టాం-టాం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, మురుగు కాల్వలు శుభ్రంగా ఉండేలా పనులు చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్, ఏపిఎం కుఏమార్, న్యాల్‌కల్, మిర్జాపూర్(బివ) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఏ శ్వేతప్రియ, నరేందర్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

## మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం

### -యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

**పాపన్నపేట, జనవరి 17, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికల సందర్భాల్లో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేసిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయరని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ జోడో-బూత్ జోడో కార్యక్రమంపై మండల పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన రెండు శాసన సభ ఎన్నికల్లో ఎన్ఎస్ఎఫ్ చక్కర ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తామని, ఘనాపూర్ ఆనకట్ట ఎత్తు పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామి చేసినా నేటికి ఆ హామీలను ఎమ్మెల్యే అమలు చేయలేదని గుర్తు చేశారు. మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయ అభ్యున్నతికి నిధులను మంజూరు చేయించుకోవడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యమని, కాంగ్రెస్ జాండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు రమేశ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, శ్రీధర్, మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఖలీమ్,అక్బర్, చిన్న, ప్రశాంత్, రమేశ్, జాకార్య, నవీన్‌రెడ్డి, సతీష్, మదుసూధన్, విఠల్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 17 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల రాములు అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు నీల యాదగిరి, నీల పోచయ్య, నాయకులు రాజు, కృష్ణ, రమేష్, నర్సింలు, కనకయ్య, బాలస్వామిలు ఉన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ పాలకవర్గం వార్డుల పర్యటన



వార్డులో సమస్యలు వింటున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్, పాలకవర్గం సభ్యులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 17, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేసి, కావాల్సిన అన్ని పనులు పూర్తి చేస్తాం అని అందు కొరకు తమ పాలకవర్గం కృషి చేస్తుందని, అందుకే ప్రతి సోమవారం ఒక వార్డు చొప్పున వార్డుల పర్యటన చేస్తున్నామని చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం సోమవారం చేపట్టనుండగా కంటి వెలుగు కార్యక్రమం నేపథ్యంలో నేడు మంగళవా రం నాడు పదకొండవ వారం వార్డు పర్యటన కొనసాగింది. అందులో బాగంగా పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని గొలిపర్తి గ్రామంలో పర్యటించి వార్డు ప్రజలనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ తెలిపారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, మురికికాలువల నిర్మాణం కొత్తగా పనులు చూపట్టడం గురించి అధికారులకు సూచించారు. అలాగే పెన్షన్ల కోసం కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా పెన్షన్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని, ఇప్పటివరకు పర్యటించిన వార్డులలో చాలా వరకు చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అయినట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. అవసరమున్నంత వరకు వార్డులోని సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. అంతే కాకుండా వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వార్డులోని మురికి కాలువల శుభ్రత, వీధిదీపాలు ఏర్పాటు, మిషన్ భగీరథ నీటిసరఫరా తదితర విషయాలలో పనితీరు మెరుగుపరుచుటకుగాను సత్వర చర్యలు చేపడతామన్నారు. స్వల్ప కాలిక సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నామని, దీర్ఘ కాలిక సమస్యలు మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి,పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్ధతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. కాగా 7వ వార్డులో ప్రజలనుండి వచ్చిన ప్రతి సమస్యను వింటూ పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, 7వ వార్డు కౌన్సిలర్ మల్యాల కవితా కిషన్, కౌన్సిలర్స్ బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, నాయకులు దేవుని రాజు, మల్యాల కిషన్, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వాటర్ సప్లై ఇన్‌స్పెక్టర్ బొర్ర సురేష్, వార్డు అధికారులు శ్రీనివాస్, ఎల్లయ్యతోపాటు వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

## మంత్రిని,చైర్మన్‌ను కలిసిన మండల బిఆర్ఎస్ నాయకులు

### ..నేడు ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగసభకు తరలిన గులాబి శ్రేణులు



.రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని,రాష్ట్రపరిశ్రమల చైర్మన్ గ్యాదరి బాలమల్లును మర్యాద పూర్వకంగ కలిసి ఆశీస్సులు అందుకున్న శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, జనవరి 17, ప్రభాతవార్త**

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డిని, రాష్ట్ర పరిశ్రమల చైర్మన్ గ్యాదరి బాలమల్లును శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి మర్యాద పూర్వకంగ కలిసి శ్రీదుర్గామాత అమ్మవారి ప్రసాదంను అందజేశారు. మంగళవారం ఆయన వారిని కలిసి ఆశీస్సులు అందుకోవటం జరిగింది. ఖమ్మంలో బుధవారం జరిగే బిఆర్ఎస్ బహిరంగసభకు వెళ్లిన మంత్రి మల్లారెడ్డిని, చైర్మన్ గ్యాదరి బాలమల్లును కలిసి విజయవాడ శ్రీదుర్గామాత ప్రసాదంను అందజేయటం జరిగిందని వంగ వెంకట్‌రెడ్డి తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కానుందని ఖమ్మం బహిరంగసభ పార్టీ పటిష్టతకు నాంది కానుందని వంగ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయనతో పాటు పలువురు నాయకులు వారిని కలిశారు.

**..బహిరంగసభకు తరలివెళ్లిన గులాబి శ్రేణులు..**

మేడ్చల్ జిల్లా వివిధ నియోజకవర్గాల నుంచి ఖమ్మంలో బుధవారం జరిగే బిఆర్ఎస్ బహిరంగసభకు తరలివెళ్లినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం నుంచి వివిధ మండలాల,మున్సిపాల్టీల నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

## శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టిన రుద్రారం, నీళ్ళపల్లి గ్రామస్తులు



శ్రీశైలానికి కాలినడకన బయలుదేరిన భక్తులు

**కోడంగల్, జనవరి 17, ప్రభాతవార్త:**

కోడంగల్ మండలంలోని రుద్రారం, నీళ్ళపల్లి గ్రామానికి చెందిన 35 మంది భక్తులు మల్లికార్జునస్వామి దర్శనార్థం శ్రీశైలానికి బయలుదేరారు. మంగళవారం రుద్రారం గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంవారు పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరారు. వారం రోజుల పాటు పాదయాత్ర చేపట్టి శ్రీశైలంకు చేరుకోవడం జరుగు తుందని గ్రామస్థులు సుధాకర్‌రెడ్డి తెలిపారు. పాదయాత్రలో తరలివెళ్ళిన వారిలో ఆయా గ్రామాలకు చెందిన శివరాములు, లక్ష్మీకాంత్‌రెడ్డి, దోమ చరణ్, చంద్రశేఖర్, విశ్వనాథం, మల్లేశం, మహిపాల్, రత్నమాల భారతమ్మ ఉన్నారు.

## ఆర్థిక, సామాజిక గణాంకాల సర్వే



శ్రీరంగవరం గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**మేడ్చల్, జనవరి 17. ప్రభాతవార్త :**

ప్రజల సమాజిక, ఆర్థిక ప్రమాణాలను నిర్ధారించేందుకు గాను ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహిస్తున్నట్లు జాతీయ గణాంకాల కార్యాలయ బృందం సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వీఎల్ విజయ తెలిపారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో మంగళవారం స్టాటిస్టికల్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫీసర్ మాట్లాడుతూ ...జాతీయ గణాంకాల పథకాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా సర్వే చేసేందుకు గాను జిల్లాలో శ్రీరంగవరం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామంలో కుటుంబాల సమగ్ర వార్షిక, మ్యాడ్యులర్ సర్వే, ఆయుష్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నుంచి ప్రపంచ సూచికలకు కావాల్సిన ఉప సూచికల విలువలను సేకరిస్తున్నట్లు తెలిపారు. సర్వేలో సేకరించిన అంశాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కణాంకాల అధికారి సురేష్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ నరేష్, ఏఎస్ఓ మాధవి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, గ్రామ సర్పంచ్ విజయనందరెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడికి అండగా ఉంటాం

### - కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్



కార్మిక సంక్షేమ సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

**షాద్‌నగర్, జనవరి 17, (ప్రభాతవార్త) :**

కార్మికుల పక్షాన నిలబడి వారికి అండగా ఉండటానికే కార్మిక సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, గత 28 సవత్సరాలుగా వారికి అండగా ఉంటున్నామని కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని దేవిగ్రాండ్ హోటల్‌లోని సమావేశ హాల్‌లో టీయూడబ్ల్యూజే జర్నలిస్టులు కేపీ, రంగనాథ్ తదితర జర్నలిస్టులతో కలిసి కార్మిక సంక్షేమ సంఘం 2023సంవత్సరానికి సంబంధించిన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ... కార్మికుడికి ఏ కష్టం వచ్చిన వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. మాకు తెలిసిందల్లా కార్మికుడికి న్యాయం చేయడమేనని, వారి కోసమే మా కార్మిక సంక్షేమ సంఘం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన తమవంతుగా వారికి న్యాయం జరిగేలా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజయ్‌కుమార్, ఖాజాపాష, ఎం.డి.అప్సర్, రమేష్, సురేష్, ఫయాజ్ రజాక్, సురేందర్, గిరి, శంకర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన షెడ్యూల్డ్ కులాల వారికి ఉచిత శిక్షణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే గ్రూపు 2,3,4 ఉద్యోగాల నియామాకాల పరీక్షలకు సంబంధించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని షెడ్యూల్ కులాల వారికి ఉచితంగ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కోరారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూపు 2,3,4కొరకు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ విద్యార్థులు డిగ్రీ, పిజీ కోర్సులు పూర్తి చేసిన వారు ఉచితంగ శిక్షణ పొందటానికి అర్హులని అన్నారు. 3నెలల పాటు ఈ ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. శిక్షణతో పాటు అవసరమైన అధ్యయన సామాగ్రి, భోజన ఖర్చులు ఇవ్వ టం జరుగుతుందన్నారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.టిఎస్ స్టడీసర్కిల్.సిఓ.ఇన్ వెబ్‌సైట్‌నందు ఈ నెల31లోపు సంబంధిత దృవ పత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధికారి జి.వినోద్ సూచించారు. ఆన్ లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారు ఉచిత శిక్షణకు అర్హులని ఆయన సూచించారు.

